ChimataMusic.com

# బలపం పట్టి భామ బళ్ళో..

**చిత్రం: బొబ్బిలిరాజా (1990)**

**పాడినవారు: S P బాలు, చిత్ర**

**గీతరచయిత: సిరివెన్నెల**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అతడు: బలపం పట్టి భామ బళ్ళో అ,ఆ,ఇ,ఈ నేర్చుకుంటా..

పంతం పట్టి ప్రేమ ఒళ్ళో ఆహా, ఓహో పాడుకుంటా..

అం అః అంటా అమ్మడూ.. హొయ్యారె హొయ్యారె హొయ్..

కం అః ఉండేటప్పుడూ..

బుజ్జి పాపాయీ.. పాఠాలు నేర్పించు పైటమ్మ ప్రణయాలతో!!

ఆమె: సరసం ఇంక ఎక్కువైతే ఛఛ ఛీఛీ తప్పదయ్యో..

అప్పుడే ఇట్టా ప్రేమ బళ్ళో అయితే గియితే ఎందుకయ్యో??

అచ్చులే అయ్యాయిప్పుడూ.. హొయ్యారె హొయ్యారె హొయ్..

హల్లుల్లో హల్లో ఎప్పుడూ??

**చరణం 1:**

అతడు: ఎట్టాగుందె పాప తొలి చూపే చుట్టుకుంటే??

ఏదో కొత్త ఊపే ఎటువైపో నెట్టేస్తుంటే!!

ఆమె: ఉండుండి ఎటుంచో ఒక నవ్వే తాకుతోంది..

మొత్తంగా ప్రపంచం మహా గమ్మత్తుగా ఉంది!!

అతడు: ప్రేమంటే ఇంతేనేమో బాగుందే ఏమైనా..

ఆమె: నాక్కూడా కొత్తేనయ్యో ఏం చేద్దాం ఈపైన??

అతడు: కాస్తైనా.. కంగారు తగ్గాలి, కాదన్ను ఏంచేసినా!!

ఆమె: సరసం ఇంక ఎక్కువైతే ఛఛ ఛీఛీ తప్పదయ్యో..

అప్పుడే ఇట్టా ప్రేమ బళ్ళో అయితే గియితే ఎందుకయ్యో??

అతడు: అం అః అంటా అమ్మడూ.. హొయ్యారె హొయ్యారె హొయ్..

కం అః ఉండేటప్పుడూ.. అరెరె ఓహోహొ!!

## చరణం 2:

ఆమె: తుప్పల్లో తుపాకి సడి ఎట్టా రేగుతుందో..

రెప్పల్లో రహస్యం పడి అట్టా అయ్యిందయ్యో!!

అతడు: కొమ్మల్లో కుకులే మన స్నేహం కోరుతుంటే..

కొండల్లో ఎఖోలే మనం ఎట్టా ఉన్నాం అంటే!!

ఆమె: అడివంతా అత్తారిల్లే నీకైనా నాకైనా..

అతడు: ఎవరెవరో అత్తామామ వరసెట్టా తెలిసేనే??

ఆమె: అందాకా.. ఆ మర్రి అత్తమ్మ, ఈ మద్ది మామనుకో!!

అతడు: బలపం పట్టి భామ బళ్ళో అ,ఆ,ఇ,ఈ నేర్చుకుంటా..

పంతం పట్టి ప్రేమ ఒళ్ళో ఆహా, ఓహో పాడుకుంటా..

**ఆమె**: అచ్చులే అయ్యాయిప్పుడూ.. హొయ్యారె హొయ్యారె హొయ్..

హల్లుల్లో హల్లో ఎప్పుడూ??

పిచ్చి బుజ్జాయీ.. అల్లర్లు తగ్గించి ఒళ్ళోన బజ్జోవయ్యో!!

**అతడు**: బలపం పట్టి భామ బళ్ళో అ,ఆ,ఇ,ఈ నేర్చుకుంటా..

**ఆమె**: అప్పుడే ఇట్టా ప్రేమ బళ్ళో అయితే గియితే ఎందుకయ్యో??

**అతడు**: అం అః అంటా అమ్మడూ.. హొయ్యారె హొయ్యారె హొయ్..

**ఆమె**: హల్లుల్లో హల్లో ఎప్పుడూ??

**అతడు**: తననతన్న తాన నన్నా తందానన్నా తందానన్నా..

**ఆమె**: తననతన్న తాన నన్నా తందానన్నా తందానన్నా..

**అ, ఆ**: తందన తందా నన్నానా.. అరె హొయ్యారె హొయ్యారె హొయ్..

తందన తందా నన్నానా.. ఓహో ఓహో హొయ్!!